# మహిళా సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట

- నాగారంలో కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి
- మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన మల్లారెడ్డి



నాగారంలో మహిళలకు కుట్టు మిషన్లను అందజేస్తున్న మంత్రి చామకూర మల్లారెడ్డి, తదితరులు

మేడ్చల్ కలెక్టరేట్,జూలై3: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మహిళా సంక్షేమాకి పెద్దపీట వేస్తున్నారని కార్మిక, ఉపాధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి సహకారంతో నాగారం మున్సిపాలిటీలో సోమవారం భవన నిర్మాణ కార్మిక కుటుంబ మహిళకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించి 60 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మిక కుటుంబాలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేయడంతో పాటు వారికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. కార్మిక కుటుంబాలు లేబర్ కార్డును పొందాలని, లేబర్ కార్డు ఉంటేనే బీమాతో పాటు అనేక ఉపయోగాలు ఉంటాయని సూచించారు.కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పథకానికి అర్హులని, తర్వలోనే మరి కొందరికి కుట్టు మిషన్లను అందజేయడంతో పాటు శిక్షణ ఇస్తారని అన్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ డెరెక్టర్ రాజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 25 వేల మందికి శిక్షణ ఇవ్వడంతో పాటు 30 వేల మంది కుట్టు మిషన్లను అందజేశామని, ఈ ఏడు రాష్ట్రంలో 9 వేల మందికి కుట్టు మిషన్లను అందజేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, కమిషనర్ వాణిరెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశ్, మేనేజర్ చంద్రశేఖర్, అధికారులు, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

జవహర్‌నగర్, జులై 3: జవహర్‌నగర్ కార్పొరేషన్‌కు చెందిన బి.హరిబాబుకు సీఎం సహాయనిధి నుంచి రూ. 1లక్ష మంజూరు కాగా ఆ చెక్కును డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం వారికి మంత్రి మల్లారెడ్డి అందజేశారు.

## మల్లారెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



మంత్రి మల్లారెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రజకులు

ఘట్‌కేసర్ రూరల్, జూలై 3: ఏదులాబాద్‌లో రజక సంఘం భవన నిర్మాణానికి నిధులు ఇవ్వనున్నట్లు మంత్రి చామకూర మల్లారెడ్డి హామీ ఇవ్వటంతో ఆ గ్రామ రజకులు ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.కార్యక్రమంలో రజక సంఘం నాయకలు అశోక్, సత్యనారాయణ, సుదర్శన్, సుక్కయ్య, మైసయ్య, నాగేశ్, సాయిలు, నర్సింగ్ రావు పాల్గొన్నారు.

## నేడు నాగారంలో విద్యుత్ సరఫరా బంద్

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 3: విద్యుత్ మరమ్మతులు కారణంగా నాగారంలో మంగళవారం ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు నాగారం విద్యుత్ ఏఈ జె.కామేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ సాయిబాబా టెంపుల్ ఫీడర్ మరమ్మతులు కారణంగా నేడు ఈస్ట్ గాంధీ నగర్, ప్రశాంత్ నగర్, సాయిధరణి నగర్, రాజ్‌సుఖ్ నగర్, సాయి మహిమ కాలనీ, నేతాజీ నగర్, అన్నపూర్ణ కాలనీ, ఈస్ట్ హనుమాన్ నగర్ కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదని వినియోదారులు సహకరించాలని ఆయన కోరారు.

## పేకాట స్థావరంపై ఎస్ఓటీ పోలీసుల దాడులు

కీసర,జూలై3: పేకాట స్థావరంపై ఎస్‌వోటీ పోలీసులు దాడి చేసి 8మందిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆర్‌ఎల్‌నగర్ కాలనీలో చోటుచేసుకుంది.నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌ఎల్‌నగర్‌లోని మధురనగర్‌కాలనీని కొంతమంది రియల్టర్లు పేకాట స్థావరంగా చేసుకొని గుట్టు చప్పుడు కాకుండా ప్రతిరోజూ పేకాట ఆడుతున్నారు. స్థానికుల సమాచారంతో మల్కాజిగిరి ఎస్‌వోటీ పోలీసులు ఆర్‌ఎల్‌నగర్‌లో ఉన్న పేకాట స్థావరంపై సోమవారం దాడులు చేశారు. రెడ్‌హ్యాండెడ్‌గా 8మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.16వేల నగదు, 8 సెల్‌ఫో న్లను స్వాధీనం చేసుకొన్నారు. పట్టుబడ్డ వారిలో బద్దం మహేందర్, చెరుకుపల్లి అశోక్‌రెడ్డి, మూర్తి శివ్వారెడ్డి, ఏర్గిదిండ్ల మహేశ్, పురమని శివ్వారెడ్డి, కోడూరి కరుణాకర్,వల్లపు మహేశ్, పెద్దుల శ్రీనివాస్ ఉన్నారు. వారిని ఎస్‌వోటీ పోలీసులు కీసర పోలీసులకు అప్పగిం చారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 3: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా నిలువాలని ఆలయ చైర్మన్ మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డి అన్నారు. నాగారం శ్రీ భవానీ నాగలింగేశ్వర స్వామి అలయం ఆధ్వర్యంలో సోమవారం రాంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



నోటు పుస్తకాలు అందుకున్న విద్యార్థులతో ఆలయ చైర్మన్ ప్రతాప్ రెడ్డి

## విద్యతో పాటు సామాజిక బాధ్యత అవసరం



విద్యార్థులకు నోటుబుక్స్, ప్లేట్స్, గ్లాసులు పంపిణీ చేస్తున్న లారస్ ల్యాబ్స్ సంస్థ ప్రతినిధులు

శామీర్‌పేట, జూలై 3: ప్రతి ఒక్కరికి విద్యతో పాటు సామాజిక బాధ్యత అవసరమని లారస్ ల్యాబ్స్ సంస్థ వైస్ చైర్మన్ రమణారావు అభిప్రాయపడ్డారు. మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో సోమవారం లారస్ ల్యాబ్స్ సంస్థ విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, ప్లేట్లు, గ్లాస్‌లు పంపిణీ చేశారు. స్కూల్‌ను దత్తత తీసుకుని తరగతి గదుల్లో పేయింటింగ్, పర్నిచర్, కంప్యూటర్, ప్రింటర్ ఇవ్వడంతో పాటు ప్రతి ఏటా పిల్లలకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సంస్థ యాజమాన్యానికి పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శివలక్ష్మి, చాముండేశ్వరి, ఉపాధ్యాయులు ప్రసన్నకుమారి, కళావతి, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఎంపిక

శామీర్‌పేట, జూలై 3: తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాలకు మండల స్థాయి సెలక్షన్స్ శామీర్‌పేట మినీ స్టేడియంలో సోమవారం నిర్వహించారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల విద్యార్థినీవిద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలను శామీర్‌పేట ప్రధానోపాధ్యాయురాలు నిర్మళభాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 4వ తరగతి ప్రవేశాలకు నిర్వహించిన సెలక్షన్స్‌కు 8 మంది బాలురు, 5 మంది బాలికలు పాల్గొన్నారని, 9 రకాల ఈవెంట్స్ నిర్వహించారు. ఎంపికైన విద్యార్థినీవిద్యార్థులు జిల్లా స్థాయి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు సత్తిరెడ్డి, గోపాల్‌చారి, వెంకటనారాయణ, వరలక్ష్మి, నాగలక్ష్మీ, సీత, సీఆర్‌పీ గోవర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.



మండల స్థాయి సెలక్షన్స్‌లో పాల్గొన్న విద్యార్థులు

### నేడు ఐదో తరగతి ప్రవేశాలకు సెలక్షన్స్

రాష్ట్ర క్రీడా పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలకు మండల స్థాయి సెలక్షన్స్ శామీర్‌పేట మినీ స్టేడియంలో మంగళవారం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినీవిద్యార్థులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 9 గంటల వరకు హాజరు కావాలని కోరారు.

## పారిశుధ్య కార్మికుడికి ఆర్థిక సాయం

ఘట్‌కేసర్ రూరల్, జూలై 3: మండల పరిధి ఏదులాబాద్‌కు చెందిన పారిశుధ్య కార్మికుడు జివ్వాజి సత్తయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్పందించిన ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి సోమవారం ఆయనను పరామర్శించి రూ. 10వేల ఆర్థిక సహాయం అందజేశారు.



కార్మికుడిని పరామర్శిస్తున్న ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



అలియాబాద్, శామీర్‌పేట గ్రామాలకు సాగునీటిని వదులుతున్న ఎంపీపీ ఎల్లూభాయిబాబు

శామీర్‌పేట,జూలై3: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ ఎల్లూభాయిబాబు అన్నారు. పెద్ద చెరువు నుంచి శామీర్‌పేట, అలియాబాద్ గ్రామాలకు తూముల ద్వారా నీటిని సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతుల సంక్షేమాకి పెద్దపీట వేస్తూ సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. శామీర్‌పేట, అలియాబాద్ తూములతో సుమారు 900ల ఎకరాలకు నీటిని అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అనితలాలయ్య, రైతుబంధు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఏఈ సురేశ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వాసు, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్యయాదవ్, సర్పంచ్ కుమార్‌యాదవ్, ఎంపీటీసీ అశోక్, బీఆర్ఎస్ అధ్యక్షుడు సుదర్శన్, ఉపసర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, రమేశ్‌యాదవ్, డైరెక్టర్ భూమిరెడ్డి, వార్డు సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



అలియాబాద్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న జడ్పీటీసీ అనితలాలయ్య,సర్పంచ్ కుమార్‌యాదవ్

శామీర్‌పేట, జూలై 3: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలకవర్గం కృషి చేస్తుందని సర్పంచ్ గుర్క కుమార్‌యాదవ్, జడ్పీటీసీ అనితలాలయ్య అన్నారు. శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామంలోని మల్లన్న గుడి వద్ద రూ.2 లక్షలతో, చిక్కుడుబావి వద్ద సీసీ రోడ్డుకు రూ.2 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి దిశగా పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. అనంతరం మల్లన్న గుడి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. పిల్లలకు నాన్యమైన విద్య, ఆహారం అందించేందుకు ఉపాధ్యాయులు, సిబ్బంది పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు బండి రాంరెడ్డి, గోపాల్, రాజు, మల్లేశ్‌యాదవ్, వెంకటేశ్, యాదవసంఘం చైర్మన్ చైర్మన్ చీర్ల రాములు, పెద్దగొల్ల గుర్క రాములు, వట్టెల వెంకటేశ్, కుమార్‌యాదవ్, మామిండ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి



అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ దీపికారెడ్డి

మేడ్చల్, జూలై 3: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు ఎన్జీవోస్ కాలనీలో రూ.10 లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఉమానాగరాజు, కో ఆప్షన్ సభ్యురాలు గీత, వార్డు అధ్యక్షుడు ఖమ్రుద్దీన్, బాలరాజు, బాబిరెడ్డి, సంతోష్, ఉమేశ్, నాగభూషణం, నర్సింహ, వెంకటయ్య, సత్తయ్య, లక్ష్మి, నాగమణి, భిక్షపతి, అక్బర్ పాల్గొన్నారు.

## కరీంగూడ ప్రజలకు డబుల్ ఇండ్లు ఇవ్వాలి

కీసర, జూలై 3: కరీంగూడ గ్రామస్తులకు డబుల్‌బెడ్‌రూంలు మంజూరు చేయాలని కరీంగూడ సర్పంచ్ కౌకుట్ల గోపాల్‌రెడ్డి తహసీల్దార్ గౌరివత్సలకు వినతిపత్రాన్ని అందించారు. సోమవారం తహసీల్దార్ గౌరివత్సలను కలిసి కరీంగూడ గ్రామానికి జరిగిన అన్యాయాన్ని ఆమెకు వివరిస్తూ తగిన న్యాయం చేయాలంటూ వినతిపత్రాన్ని అందించారు. స్పందించిన తహసీల్దార్ ఇండ్లు మంజూరు అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.